సింగిల్ సీడ్.. డబుల్ క్రాప్

పార్డి(కే) శివారులో చేనులో పత్తి ఏరుతున్న దంపతులు

- వాన కాలంలో సాగు చేసిన పత్తి
- రెండు సీజన్లలోనూ దిగుబడులు

కుభీర్, ఏప్రిల్ 1 : మండలంలో వాన కాలం సీజన్‌లో ప్రధాన పంటగా పత్తిని సాగుచేస్తారు మండల రైతులు. జూన్ మొదటి, రెండు, మూడో వారంలో సాగు చేసిన పత్తి పంట డిసెంబర్, జనవరి వరకు ఇంటికి వచ్చేస్తుంది. మండలంలో 70 శాతం రైతులు వర్షాధారిత పంటల పైనే ఆధారపడుతారు. బోరు బావులు ఉన్న రైతులు యాసంగిలో సెనగ, మక్క, నువ్వు, జొన్న పంటలను సాగు చేస్తారు. మరి కొందరు రైతులు దీనికి భిన్నంగా జూన్‌లో సాగు చేసిన పత్తిని తీసివేసి ఇతర పంటలు సాగు చేయకుండా పాడైపోయిన పత్తి పంటకు యూరియా, డీఏపీ తక్కువ శాతం వేసి ఒకటి లేదా రెండు సార్లు నీరు పెట్టడంతో అది చిగురించి పూత, కాత వచ్చేస్తుంది. వర్షాకాలంలో మాదిరిగా పత్తికి చీడ పీడలు, గులాబీ పురుగు ఆశించదు. దీంతో పత్తి చేలు పూత కాతతో నిండుగా కనిపిస్తున్నాయి. వేసవి ఎండలు ఉధృతం కావడంతో పత్తి కాయలు పగిలి తెల్లదనంతో భూమికి తేట వేసినట్లు ఉంది. ఏప్రిల్‌లో సైతం చేలు పత్తితో నిండుగా కనిపిస్తుండడంతో డబుల్ ఆదాయాన్ని పొందుతున్నారు. ఖరీఫ్‌లో వేసిన పత్తి పంటను తీసేసి యాసంగిలో ఇతర పంటలు సాగు చేస్తే బోర్లలో నీరు ఇంకిపోయి ఎందరో రైతుల పంటలు ఎండిపోవడం, ఖర్చులు తడిసి మోపెడవడం కన్నా పత్తి పంటను కొనసాగిస్తూ లాభాలు గడిస్తున్నారు. ఒకసారి విత్తుకున్న పత్తి రెండు సీజన్లలోనూ ఆదాయాన్ని తెచ్చిపెడుతుండడంతో పత్తి సాగు చేసిన రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సాగు నీటి సౌకర్యం కలిగిన ఆయా గ్రామాల రైతులు ఆరుతడి పంటలు సాగు చేయకుండా జూన్‌లో వేసిన పత్తినే కొనసాగించడంతో మంచి ఆదాయం వస్తుందంటున్నారు. యాసంగిలో ఏ పంటను సాగు చేసినా దుక్కి, సొరెలు, విత్తనాలు, ఎరువులు, నీరు పెట్టడం, కూలీలు అంతా కలిపి రూ.15వేలు ఖర్చవుతుంది. ఎలాంటి ఖర్చు లేకుండా పత్తిని కొనసాగించడం వల్ల ఎకరాకు 4 నుంచి 5 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తోంది. దీంతో కనీసం ఎకరాకు రూ.30 వేల వరకు ఆదాయం వస్తుంది.

ఖర్చు లేకుండా మంచి దిగుబడి

ఖరీఫ్‌లో రెండు, మూడు సార్లు పత్తి ఏరుకున్న తర్వాత గులాబీ పురుగు ఆశించడంతో కాయలన్నీ పురుగుతో నిండిపోతాయి. కానీ అదే పత్తిని నీరు పెట్టి కొనసాగించడంతో ఎలాంటి అదనపు ఖర్చులు లేకుండా యాసంగిలో ఎకరాకు 3,4 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుంది. ఖరీఫ్‌లో సాగు చేసిన పత్తికి ఎకరాకు రూ.6 నుంచి రూ. 7వేలు ఖర్చు చేయగా 8 నుంచి 10 క్వింటాళ్ల పత్తి దిగుబడులు వచ్చాయి. యాసంగిలో ఖర్చు లేవీ లేకుండా నాలుగైదు క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తోంది.
-లంక గంగాధర్, పత్తి రైతు, పార్డి(కే)

యాసంగిలోనూ విరగ్గాసిన పత్తి

రైతు దేశానికి వెన్నెముక

రైతు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మున్నూరుకాపు సంఘ సభ్యులు

కుంటాల, ఏప్రిల్1 : రైతు దేశానికి వెన్నెముక అని మున్నూరుకాపు సంఘం తాలుకా అధ్యక్షుడు రోళ్ల రమేశ్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మున్నూరుకాపు సంఘం ఆవరణలో రైతు విగ్రహాన్ని సంఘ సభ్యులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం విగ్రహదాత కొత్తకాపు గంగన్నను సభ్యులు సన్మానించారు. ఇక్కడ మున్నూరుకాపు సంఘం మండలాధ్యక్షుడు గోవింద రాజు, కుంటాల సంఘం అధ్యక్షుడు తోట రఘు, ఉపాధ్యక్షుడు జక్కుల గజేందర్, పీఏసీఎస్ చైర్మన్ సట్ల గజ్జారాం, ఉమ్మడి జడ్పీ మాజీ చైర్మన్ జుట్టు అశోక్, ఆయా గ్రామాల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

అవిశ్వాసానికి సభ్యుల గైర్హాజరు

- మళ్లీ వైస్ ఎంపీపీగా పతాని రాధ

సభ్యులు హాజరు కాకపోవడంతో అవిశ్వాసం వీగిపోయినట్లు ప్రకటిస్తున్న ఆర్డీవో రత్నకళ్యాణి

సారంగాపూర్, ఏప్రిల్ 1: సారంగాపూర్ మండల ఉపాధ్యక్షురాలిపై సోమవారం నిర్వహించిన అవిశ్వాసానికి సభ్యులు గైర్హాజరయ్యారు. మొత్తం 14 మంది ఎంపీటీసీలు ఉండగా ధని ఎంపీటీసీ శ్రీనివాస్‌యాదవ్ తన పదవికి రాజీనామా చేశారు. దీంతో 13 మంది హాజరు కావాల్సి ఉండగా ఒక్కరూ రాలేదు. ఉదయం 11 గంటలకు ఎంపీటీసీ సభ్యులతో అధికారులు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి అనంతరం అవిశ్వాసంపై ఎన్నిక జరగాల్సింది. అయితే ఆరుగురు బీజేపీ, ముగ్గురు కాంగ్రెస్, నలుగురు బీఆర్ఎస్ పార్టీలకు చెందిన ఎంపీటీసీలు మధ్యాహ్నం 12 గంటల వరకు హాజరు కాలేదు. కో-ఆప్షన్ మెంబర్ ఇస్మాయిల్ ఒక్కరే హాజరయ్యారు. దీంతో అవిశ్వాసానికి తొమ్మిది మంది సభ్యులు హాజరు కానందున ఆర్డీవో రత్నకళ్యాణి పతాని రాధపై అవిశ్వాసం వీగిపోయినట్లు ప్రకటించారు. ఎంపీటీసీలు నిర్వహించిన అవిశ్వాస పరీక్షలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ వైస్ ఎంపీపీగా పతాని రాధ ఎన్నికైనట్లు ఆర్డీవో తెలిపారు. ఇక్కడ నిర్మల్ ఎంపీడీవో గజానంద్, సారంగాపూర్ ఇన్‌చార్జి ఎంపీడీవో తిరుపతిరెడ్డి, సూపరింటెండెంట్ శ్యామ్‌సుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉరేసుకుని ఒకరి ఆత్మహత్య

తానూర్, ఏప్రిల్ 1 : కోలూర్ గ్రామానికి చెందిన గైలేవార్ మొగులాజీ (32) మద్యానికి బానిపై ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఏఎస్ఐ నర్సింగ్ భాను తెలిపారు. ఏఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మొగులాజీ మార్చి 31న మద్యం తాగడానికి తండ్రిని డబ్బులు అడిగాడు. ఆయన నిరాకరించడంతో తన చేనుకు వెళ్లి అక్కడ ఉన్న వేప చెట్టుకు ఉరేసుకున్నాడు. మృతుడికి పాప, బాబు ఉన్నారు. మృతుడి భార్య అర్చన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఏఎస్ఐ వివరించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

పాస్‌పోర్ట్ పోయినది
నేను గుగ్లావత్ గబ్బర్‌సింగ్ తండ్రి గుగ్లావత్ వాల్వ, లింగాపూర్ గ్రామము: మం: మామడ జిల్లా: నిర్మల్ తెలంగాణ నా యొక్క పాస్‌పోర్ట్ నెం.M1859098 గల పాస్‌పోర్ట్ తేది: 08-03-2024 రోజున లింగాపూర్ గ్రామము నుండి మామడ మండలంకు బైక్‌పై ప్రయాణించగా ఎక్కడో పడిపోయినది. దొరికినవారు. ఈ క్రింది నెంబర్‌కు తెలియజేయండి. సెల్ నెం: 90105 10664.

పాస్‌పోర్ట్ పోయినది
నేను బుక్క వినోద్ తండ్రి: మోతిలాల్ ఇ.నెం.4-47, గ్రా॥ తాటిగూడ, మం॥ పెంబి, జి: నిర్మల్, తెలంగాణ నా యొక్క పాస్‌పోర్ట్ నెం.K3639678 గల పాస్‌పోర్ట్ తేది:03-03-2024 రోజున మందపల్లి గ్రామం నుండి తాటిగూడ గ్రామానికి బైక్‌పై ప్రయాణించగా ఎక్కడో పడిపోయినది. దొరికినవారు ఈ క్రింది నెంబర్‌కు తెలియజేయండి. సెల్: 9347365255

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

మక్క చేను దగ్ధం

కుంటాల, ఏప్రిల్ 1 : ఓలా శివారులో అమీరుద్దీన్ అనే రైతు రెండెకరాల్లో మక్క పంట వేశాడు. ఆదివారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు మక్క చేనులో కొంత భాగం పంట కాలిపోయింది. ఫైర్ డిపార్టుమెంట్‌కు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మంటలు ఆర్పివేశారు. రూ.30 వేల నష్టం వాటిల్లినట్టు రైతు వాపోయాడు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు.

సమస్యలను పరిష్కరించాలి

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 1: పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని పీఆర్టీయూ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఏవోకు వినతిపత్రం అందించారు. అనారోగ్యంతో బాధపడుతున్నవారిని విధులనుంచి తప్పించాలని, బస్సు సౌకర్యం కల్పించాలని, ఎండల నుంచి రక్షణకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు. నాయకులు శంకర్, శ్రీకాంత్, హరీశ్ పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా పనిచేయాలి

ఖానాపూర్ టౌన్, ఏప్రిల్ 1 : పీవో, ఏపీవోలు ఎన్నికల నిర్వహణలో బాధ్యతాయుతంగా పని చేయాలని ఉట్నూర్ ఆర్డీవో జీవాకర్‌రెడ్డి సూచించారు. సోమవారం ఖానాపూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పీవో, ఏపీవోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణలో 17సీ, 17 ఏ, పీవో డైరీ, పీవో డిక్లరేషన్, ఓటరు స్లిప్స్, మాక్ పోలింగ్‌పై శిక్షణ ఇచ్చారు. అనంతరం ఆన్‌లైన్ టెస్ట్ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శివరాజ్, ఏంఈవో మధుసూదన్, ఎలక్షన్ సమన్వయకర్త లింబాద్రి, ట్రైనీలు పాల్గొన్నారు.

'సత్యసాయి'లో జాబ్ మేళా

నిర్మల్ చైన్‌గేట్, ఏప్రిల్ 1: నిర్మల్ పట్టణంలోని సత్యసాయి వొకేషనల్ జూనియర్ కళాశాలలో నిరుద్యోగులకు సోమవారం ఐటీసీ కంపెనీ హైదరాబాద్ ఆధ్వర్యంలో అప్రెంటీస్, జాబ్‌మేళా నిర్వహించగా విశేష స్పందన లభించింది. ఐటీసీ కంపెనీ హెచ్ ఆర్ మేనేజర్ సూర్యభగవాన్ ఎంపికైన అభ్యర్థులకు మార్గదర్శనం చేశారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ చిలువేరి సురేశ్ బాబు, డైరెక్టర్ సీహెచ్ మురళీకృష్ణ, కళాశాల సమన్వయ కర్త విజయరామరాజు, ప్రిన్సిపాల్ శ్యామ్‌కుమార్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీలపై కేంద్రం చిన్నచూపు

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 1: మోదీ సర్కార్ తెలంగాణలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు తీవ్ర అన్యాయం చేసిందని తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్‌కుమార్ ఆరోపించారు. సోమవారం నిర్మల్‌లో సమావేశం నిర్వహించి మాట్లాడారు. రోజురోజుకూ నిత్యావసర ధరలు పెరుతుండగా ఉపాధి కూలీలకు కేవలం రూ. రూ.28 పెంచడం అన్యాయమన్నారు. మార్కెట్‌లో అన్ని ధరలు రెట్టింపైన నేపథ్యలో కూలీని రూ. 600కు పెంచాలని డిమాండ్ చేశారు. కూలీలకు ప్రతి సంవత్సరం 200 పని దినాలు కల్పించాలని, పని చేసే ప్రదేశాల్లో వసతులు కల్పించాలని, వారం వారం కూలి డబ్బులు చెల్లించాలని కోరారు. సమావేశంలో నాయకులు గంగారాం, చందులు, సాయికుమార్ పాల్గొన్నారు.

రైతులు సంఘటితం కావాలి

లక్ష్మణచాంద, ఏప్రిల్ 1: రైతులు సంఘటితం కావడం ద్వారా గిట్టుబాటు ధర లభించి లాభదాయకంగా ఉంటుందని సుస్థిర వ్యవసాయ కేంద్రం జనరల్ మేనేజర్ డాక్టర్ రాజఖర్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతువేదికలో వ్యవసాయశాఖ, సుస్థిర వ్యవసాయ కేంద్రం ఆధ్వర్యంలో రైతులతో అవాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ.. సేంద్ర వ్యవసాయం ఆవశ్యకత, సాగువిధానం, మెళకువలపై అవగాహన కల్పించారు. అనంతరం సేంద్రియ వ్యవసాయ తాత్కాలిక కమిటీని ఎన్నుకున్నారు. ఇక్కడ మండల వ్యవసాయాధికారి ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ముథోల్: నయాబాదిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

ముథోల్, ఏప్రిల్ 1: రైతులు వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ సీఈవో సాయారెడ్డి కోరారు. సోమవారం ముథోల్‌లోని నయాబాదిలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. దళారులకు ధాన్యం అమ్మవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. ఏ గ్రేడుకు రూ. 2203, బీ గ్రేడుకు రూ. 2183 ధర ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో ప్రవీణ్, సిబ్బంది, రైతులు ఉన్నారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఖానాపూర్ టౌన్, ఏప్రిల్ 1 : వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో అసం రవి కోరారు. సోమవారం ఖానాపూర్ మార్కెట్ యార్డులో ఖానాపూర్ ప్యాక్స్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఏ-గ్రేడ్ రకం క్వింటాలుకు రూ. 2203, కామన్ గ్రేడ్‌కు రూ. 2183 చొప్పున ప్రభుత్వం ధర నిర్ణయించిందని ఏవో తెలిపారు. సీఈవో భూమి అశన్న, ఏఎంసీ కార్యదర్శి సయ్యద్ అజామ్‌అలీ, ఏఈవోలు రాకేశ్, సాయికృష్ణ ఉన్నారు.

లక్ష్మణచాంద, పీచరలో..

లక్ష్మణచాంద, ఏప్రిల్ 1: పీచరలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో సోమవారం వరి కొనుగోలు కేంద్రాన్ని ఏఈవో పవిత్ర ప్రారంభించారు. అలాగే మండల కేంద్రంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో డీసీఎంఎస్ ఉమ్మడిజిల్లా మేనేజర్ ప్రమోద్ వరికొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఇక్కడ పీఏసీఎస్, డీసీఎంస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

'ఉపాధి'కి తగిన వేతనాన్ని చెల్లించాలి

- పనుల్లో జాగ్రత్తలు పాటించాలి
- డీఆర్‌డీవో విజయలక్ష్మి

ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న డీఆర్‌డీవో పీడీ విజయలక్ష్మి

దస్తురాబాద్, ఏప్రిల్ 1 : కూలీలకు పనికి తగిన వేతనాన్ని చెల్లించాలని సంబంధిత అధికారులకు డీఆర్‌డీవో విజయలక్ష్మి ఆదేశించారు. ఆకొండపేటలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సోమవారం ఆమె తనిఖీ చేసి కూలీలతో మాట్లాడి పలు సూచనలను చేశారు. పనులు చేసినటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ నెల నుంచి వేతనాలు పెరిగినట్లు తెలిపారు. కూలీలకు కనీసం రూ.200 చెల్లించాలన్నారు. ఎండలు పెరిగినందున ఉదయమే పనికి వచ్చి 11 గంటల లోపే ఇంటికి చేరుకోవాలని కూలీలకు సూచించారు. అనంతరం మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి వరి కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసే వరి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మి లబ్ధి పొందాలని రైతులకు సూచించారు. ఇక్కడ ఎంపీడీవో రమేశ్, ఏపీవో రవి ప్రసాద్, ఏపీఎం గంగాధర్, టీఏలు, సీసీలు,ఫీల్డ్ అసిస్టెంట్, వీవోఏలు తదితరులు ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ గంధ్రత్ ఈశ్వర్

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 1 : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ ఎడ్యుకేషన్, గ్రీన్ వర్క్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వాడకంతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణానికి పెను ముప్పు కలుగుతుందన్నారు. మున్సిపల్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నియంత్రణపై అవగాహన పెంచుతున్నామని చెప్పారు. ఇక్కడ కౌన్సిలర్ గంధ్రత్ రమణ తదితరులు ఉన్నారు.

నిర్మల్ పట్టణం బుధవార్‌పేట్‌లోని నల్ల పోచమ్మ నూతన ఆలయంలో సోమవారం పోచమ్మ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. మున్సిపల్ చైర్మన్ గంధ్రత్ ఈశ్వర్ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పండితులు ఆయనకు తీర్థ ప్రసాదాలను అందించగా ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఇక్కడ కౌన్సిలర్ కత్తి నరేందర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 1: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఈనెల 4న నిర్వహించే మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకుడు విష్ణేష్ పిలుపునిచ్చారు. సోమవారం నిర్మల్‌లో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించి మాట్లాడారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరంగా పోరాటాలు చేస్తున్నదన్నారు. మహాసభల్లో విద్యారంగంలోని సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తారని తెలిపారు. ఈ మహాసభలకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో రావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సురేశ్, నవీన్, పరమేశ్వర్, దిగంబర్, నీరజ, నితిన్, చంద్రకాంత్ తదితరులు ఉన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 1: రాష్ట్రంలో ఎండలు పెరిగిన నేపథ్యంలో ప్రతి గ్రామంలో నీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాలో ఎండల తీవ్రత, తాగునీటి ఇబ్బందులు, అధికారులు తీసుకుంటున్న ముందస్తు చర్యలపై సమీక్ష చేశారు. రాబోయే రెండు నెలలు నీటికొరత లేకుండా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రతి రోజూ, ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ ద్వారా నీళ్లను సరఫరా చేయాలని ఆదేశించారు. నీటి ఎద్దడి ఉన్న గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీళ్లు సరఫరా చేయాలని సూచించారు. నీటి సరఫరాలో అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తే వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. కలెక్టర్ ఆశీష్‌సంగ్వాన్ మాట్లాడుతూ నిర్మల్‌లో నీటి ఎద్దడి లేకుండా అన్ని చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. అనంతరం వరిధాన్యం కొనుగోళ్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర వాటిపై సమీక్ష చేశారు. ఇక్కడ అదనపు కలెక్టర్లు కిశోర్‌కుమార్, ఫైజాన్‌అహ్మద్, అధికారులు సందీప్, శంకరయ్య, విజయలక్ష్మి, జయవంత్‌రావు చవాన్, రవీందర్ రెడ్డి, ధన్‌రాజ్, శ్రీకళ తదితరులు ఉన్నారు.

వడదెబ్బపై అవగాహన కల్పించాలి

దస్తురాబా, ఏప్రిల్ 1 : ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున వడదెబ్బపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ రాజేందర్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీనివాస్‌తో కలిసి ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందికి పలు సూచలను చేశారు. ఎండలో పనికి వెళ్లేవారు ఉదయం 11 గంటలలోపే ఇంటికి తిరిగి రావాలని సూచించారు. గ్రామ పంచాయతీలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. వడదెబ్బ తగిలిన వారు వెంటనే దగ్గరలోని ఆరోగ్య కేంద్రానికి వెళ్లి చికిత్స చేయించుకోవాలని సూచించారు. ఇక్కడ డాక్టర్ చందన, హెచ్ఈవో వేణుగోపాల్, హెచ్‌వీ లలిత, సీనియర్ అసిస్టెంట్ మురళీ కృష్ణ, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వేసవిలో జాగ్రత్తలు అవసరం

భైంసా, ఏప్రిల్ 1 : వేసవి నుంచి ఉపశమనం పొందడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏరియా దవాఖాన సూపరింటెండెంట్ డా. కాశీనాథ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ద్రవ పదార్థాలు తాగకుండా మొరాయించే పిల్లలు, ఆరుబయట ఎండలో ఎక్కువ సేపు ఆడినవారు చెమట ద్వారా లవణాలు కోల్పోయి నీరసించిపోతారన్నారు. ఎండవేడిమి నుంచి తట్టుకోవడానికి తేలికగా జీర్ణమయ్యే సమతుల్య ఆహారం, ద్రవపదార్థాలు తీసుకోవాలని సూచించారు. చర్మం ఆరోగ్యంగా ఉండడం కోసం తాజా పండ్లు, ఆకుపచ్చని కూరగాయలు ఆహారంలో చేర్చాలన్నారు. నీటి శాతం ఎక్కువగా ఉండే పదార్థాలు తినడంతో శరీరంలో నీటి పరిమాణం స్థిరంగా ఉండి ఎండ దెబ్బకు గురికాకుండా ఉంటారని వెల్లడించారు. ఇంట్లో వాతావరణం చల్లగా ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు.

వంద శాతం మొక్కలను సంరక్షించాలి

పెంబి, ఏప్రిల్ 1: గ్రామాల్లోని నర్సరీల్లో వంద శాతం మొక్కలను సంరక్షించాలని ఎంపీడీవో రమాకాంత్ ఆదేశించారు. సోమవారం పెంబి, వేణునగర్‌లో పర్యటించి నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్డులను పరిశీలించి మాట్లాడారు. గ్రామాల్లో ప్రతి రోజు తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి డంప్ యార్డ్‌కు తరలించాలని సిబ్బందికి సూచించారు. ఇక్కడ ఎంపీవో చిక్యాల రత్నాకర్ రావు, కార్యదర్శి అనిల్, సుజాత ఉన్నారు.

హత్యాయత్నం కేసులో ఒకరికి ఐదేళ్ల జైలు

నిర్మల్ చైన్‌గేట్, ఏప్రిల్ 1: హత్యాయత్నం కేసులో ఒకరికి ఐదేళ్ల జైలుతో పాటు జరిమానా విధించినట్లు కోర్టు సమన్వయ అధికారి సక్రియానాయక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. లక్ష్మణచాంద మండలం రాచాపూర్‌కు చెందిన జడ రాకేశ్‌కు అదే గ్రామానికి చెందిన వారి చిన్నాన్న కుమారుడు రజినీకాంత్‌కు తొమ్మిదేళ్లుగా భూతగాదాలున్నాయి. 26 ఫిబ్రవరి 2022 న రాకేశ్‌కు చెందిన కోడి రజినీకాంత్ ఇంట్లోకి వెళ్లగా ఇద్దరూ గొడవపడ్డారు. దీంతో రజినీకాంత్ కత్తితో రాకేశ్‌ను కడుపులో పొడవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. రాకేశ్ భార్య జడ సవిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి, కోర్టులో హాజరుపర్చారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రమణారావు కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా నేరం రుజువు కావడంతో అసిస్టెంట్ సెషన్స్ జడ్జి అజేశ్‌కుమార్ నిందితుడికి ఐదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5500 జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.

టెట్‌పై ప్రభుత్వం పునరాలోచించాలి

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 1 : ఉపాధ్యాయుల పదోన్నతులకు టెట్ అర్హతపై ప్రభుత్వం పునరాలోచించాలని కోరుతూ పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సాయన్న, రవిరాజ్ సోమవారం డీఈవో కార్యాలయంలో డీఈవో రవీందర్ రెడ్డికి వినతి పత్రం అందించారు. నిబంధనల పేరుతో ఉపాధ్యాయుల జీవితాలతో ఆడుకోవద్దని తెలిపారు.

మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలి

దస్తురాబాద్, ఏప్రిల్ 1 : మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డీఎల్‌పీవో రమేశ్ కార్యదర్శులకు సూచించారు. మండలంలోని బుట్టాపూర్, రేవోజిపేట గ్రామ పంచాయతీల్లో సోమవారం ఆయన తనిఖీలు నిర్వహించారు. గ్రామ పంచాయతీ రికార్డులు, పల్లె ప్రకృతి వనాలు, సెగ్రిగేషన్ షెడ్లను పరిశీలించి మాట్లాడారు. పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహించొద్దని, మొక్కల చుట్టూ గుంతలను తీసి రోజూ నీటిని అందించాలని, గ్రామాల్లో నీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఎరువుల తయారీపై దృష్టి సారించాలని, రికార్డుల్లో రోజు వారీగా వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. ఇక్కడ పంచాయతీ కార్యదర్శులు మల్లేశ్, రవీందర్, గోవర్ధన్ ఉన్నారు.

మొక్కల పెంపకంపై జాగ్రత్తలు తీసుకోవాలి

దస్తురాబాద్, ఏప్రిల